TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి-చర్చ-128**

హైదరాబాద్, 28.06.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **""ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీటి కేటాయింపులు-ఉల్లంఘనలు-సవాళ్ళు"**అనే అంశంపై 128 వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో రిటైర్డ్ ఇంజనీర్ బి. అనంతరాములు, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, ఇంజనీర్ జి. ప్రభాకర్, స్పెషల్ ఇంజనీర్, రిటైర్డ్ ఇంజనీర్ డి. భీమయ్య, రిటైర్డ్ ఇంజనీర్ ఎమ్. శ్యామ్‌ప్రశాద్ రెడ్డి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, జనరల్ సెక్రటర్, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం....వక్తలుగా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్న విషయం తెలంగాణలోని ఏ రైతునడిగినా చెప్తారు. సీమాంధ్ర పక్షపాతబుద్ధి కలిగిన నాయకులు చేసిన నిర్వాకం ఇది. ఆ వివక్షను, దోపిడీని వెలికితీసి, అన్యాయాలను ప్రశ్నించి, నూతన తెలంగాణ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నీటిని వచ్చేటట్లు చూసుకునే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మరియు ప్రజలదే.

కృష్ణా, భీమా, రాజోలిబండ, నాగార్జునసాగర్ మొ॥ ప్రాజెక్టుల వల్ల మనకు రావాల్సిన 200టిఎంసిల నీటిని తెలంగాణకు రాకుండా సీమాంధ్రకు మళ్ళించారు. సీమాంధ్రకేమో ఆయకట్టు తక్కువ. నీళ్ళు ఎక్కువ కేటాయించి, తెలంగాణకు ఆయకట్టు ఎక్కువ, నీళ్ళు తక్కువ కేటాయించి మోసం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందే ఫజిల్‌ఆలీ కమీషన్ చాలా స్పష్టంగా మాకు నీటి వాటా తగ్గుతుందని చెప్పాం, అయినా తెలంగాణ ప్రజల గోష పట్టించుకోకుండా కేంద్రప్రభుత్వ ఏకపక్షం వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. బచావత్ ట్రిబ్యునల్ కూడా తెలంగాణకు అన్యాయం చేసిందిఈ ఈరోజు కూడా ట్రిబ్యునల్ వలన తెలంగాణకు అన్యాయమే జరుగుతుంది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ 132, రైట్ కెనాల్స్ 132 విభజించారు.తెలంగాణభాగంలో వాళ్ళకు 1.3 మారతమే వాళ్ళకు ఇవ్వాలికానీ మొత్తం కొల్లగొట్టి నాగార్జునసాగర్ వాటాను మనకు దక్కకుండా చేశారు. భీమాలోకూడా తెలంఘాణకు 100 టిఎంసిలు రావాలి. కానీ ఇందులో కూడా తెలంగాణకు అన్యాయం జరిగింది. ఇలా చెప్పుకుంటూపోతే తెలంగాణకు రావాల్సిన నీటిని వివిధ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణకు రాకుండా చేశారు. ఇప్పుడు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ విషయాన్ని సవాల్‌గా తీసుకుని ట్రిబ్యునల్స్‌తో వాదిమచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన సరైన వాటా దక్కించుకోవాలని వక్తలు వివరించారు.

తెలంగాణ ఉద్యమానికి మూలమే నీళ్ళు, నిధులు, నియామకాలు. వీటిలో ముఖ్యమైన తాగునీటి గురిమచి పోరాటం కంటే ఆరాటమే ఎక్కువ ఉందిఈ మహబూబ్‌నగర్‌లోని ప్రజా ప్రతినిదులవల్లనే మొత్తం మహబూబ్‌నగర్ ఎడారిగా మారింది. దీనికి కారణం మన నాయకుల అసమర్థతే కారణం. ఇదే కోవలోకి నల్గొండ జిల్లా నాయకులు కూడా కారణమే. తెలంగాణ నాయకులకు సోయివస్తే తప్ప కేటాయింపులలో జరిగిన అన్యాయాలను అరకట్టవచ్చు. మంచినీళ్ళకోసమని ఏసమస్యా లేకున్నా నిన్నటికినిన్న 13 టిఎమ్‌సీల నీరు సాగర్ ఉంటే 10 టిఎమ్‌సిల నీరు ప్రకరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిమచడం మన అధికారులకు సోయి లేదని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుగారు అడిగేవరకూ అధికారులకు ఆమాత్రం జ్ఞానం లేకపోవడం తెలంగాణ గమనించాలి. కాబట్టి చిత్తశుద్ధితో మనకు కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఈరోజు చెరువులు పూర్తిగా విధ్వంసం అయినాయి. వాటిని పునరుద్ధరించుకోవాలి. మైనార్ ఇరిగేషన్ కేటాయింపులను పూర్తిగా వినియోగించుకోవాలి. తెలంగాణ పునర్నిర్మాణంలో నాటి కేటాయింపులు చాలా ముఖ్యమైనదని వక్తలు పేర్కొన్నారు.

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎమ్. వేదకుమార్, ఇంజనీర్ లక్ష్మీనారాయణ, టి. నరేందర్, ఇ.శివరామ్‌గౌడ్, రవీందర్‌రావు, ఎమ.మోహన్, గోపాల్‌రావు, బి.మహేందర్‌గౌడ్, ఎం.రాజశేకర్, ఎస్.అగస్టీన్, ఎన్.కృష్ణారెడ్డి, పిట్టలశ్రీశైలం, డి.వేలాద్రి, పోచయ్య, అన్వర్‌ఖాన్, సి.రవీందర్, కుమారస్వామి, కెఎల్ఎన్‌రావు, .......మొ॥వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**టిఆర్‌సి**